
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
21 జూన్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# ఏపీ అమరావతి... పోలవరం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీ అంటే అమరావతి, పోలవరం అని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం అమరావతి నిర్మాణాల పరిశీలన అనంతరం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబు మాట్లాడారు “అమరావతి రైతులు 1631 రోజులు ఆందోళన చేశారు. ఈ సంఖ్య కలిపితే వైకాపాకు వచ్చిన సీట్లకు సరిపోలుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాజధాని పూర్తవుతుందనే నమ్మకంతో పోరాటాన్ని విరమించారు. రైతులందరికీ మనస్ఫూర్తిగా నమస్కారాలు. ఏపీ అంటే అమరావతి, పోలవరం. ఎవరూ పక్క రాష్ట్రాలకు వలస వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశంతో ఇక్కడ రాజధాని నిర్మాణం చేపట్టాం. పోలవరం పూర్తయితే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చాం. పోలవరం పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. అందుకోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నాం. పోలవరాన్ని వైకాపా ప్రభుత్వం గోదారిలో కలిపేసింది. రాష్ట్రానికి వరంగా మారాల్సిన పోలవరం శాపంగా మారింది. ఇటీవల ఎన్నికల్లో కూటమికి చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విజయం ప్రజలు కట్టబెట్టారు. వైకాపా 11 సీట్లకే పరిమితమైంది. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో గత అయిదేళ్లు ప్రత్యక్షంగా చూశాం. అమరావతి మిగతా 3వ పేజీలో

- సీఎం చంద్రబాబు
- కూటమి ప్రభుత్వ హయాంలో అమరావతి పూర్తి
- అమరావతి ప్రాంతాన్ని వైకాపా విధ్వంసం చేసింది
- పోలవరం పూర్తి అయితే రాష్ట్రానికి పుష్కలంగా నీరు









## గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలి

**ఉపాధి హామీ నిధులు సద్వినియోగం కావాలి**
**సోషల్ ఆడిట్ నిర్వహణపై సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్యబ్యూరో**

ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలని ఆదేశించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) విభాగం అధికారులతో పవన్ కళ్యాణ్ గురువారం క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్ ప్రక్రియపై కూలంకషంగా చర్చించారు. సుమారు రెండున్నర గంటలసేపు సమీక్ష సమావేశం సాగింది. ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ జరిగే తీరును, నిధుల దుర్వినియోగం జరిగితే గుర్తించే పద్ధతిని అధికారులు పవన్ కళ్యాణ్‌కి వివరించారు. సోషల్ ఆడిట్ సమావేశాలు మిగతా 3వ పేజీలో



పోటీ పరీక్షల ప్రత్యేకం

APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams

# కరెంట్ అఫైర్స్

**1. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

1. భారత్‌లో ప్రస్తుతం 1000 కోట్ల రూపాయల విలువ ఉన్న జీవ ఎరువుల మార్కెట్ 2032 నాటికి దాదాపు 3000 కోట్ల రూపాయలు చేరుకుంటుందని భావిస్తున్నారు.
2. పరం పరాగత్ కృషి వికాస్ యోజన పథకాల ద్వారా జీవ ఎరువుల వినియోగానికి కేంద్రం ప్రోత్సహిస్తుంది.
3. 2022లో శ్రీలంక రసాయన ఎరువుల వాడకాన్ని నిషేధించింది.
4. భారత జీడిపికి వ్యవసాయం ద్వారా దాదాపు 15–19% వరకు ఆదాయం సమకూరుతుంది.

1. 1,2 మాత్రమే సరైనవి 2. 2,3 మాత్రమే
3. 1,2,3 సరైనవి 4. ఏదికాదు

**2. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

1. చైనా చంద్రుని యొక్క దక్షిణ ధృవం పై పరిశోధన కేంద్రం నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తుంది.
2. 2035 నాటికి ఈ ప్రాజెక్టు తొలి దశను పూర్తి చేయాలని భావిస్తున్నారు.
3. 2045 నాటికి మలి దశను పూర్తి చేయాలని చైనా అంతరిక్ష పరిశోధన సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**3. ఈ క్రింది అంశాలలో సరైన అంశాలు ఏవి?**

1. హిందూ మహాసముద్రం వేడెక్కడం కేవలం ఉపరితలానికి పరిమితం కాలేదని. సముద్రంలో 2000 మీటర్ల లోతు వరకు వేడి ప్రభావం ఉన్నట్టు అధ్యయనం పేర్కొంది.
2. పూణే ఐఐటీఎం వాతావరణ శాస్త్రవేత్త రాక్సీ మాత్యూ ఈ అధ్యయనానికి నేతృత్వం వహించారు.
3. 2020–2100 మధ్య హిందూ మహా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 1.4 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉన్నదని తాజా అధ్యయన అంచనా.

1. 1 సరికానిది 2. 2 మాత్రమే సరైంది
3. 1,2,3 సరైనవి 4. పైవన్నీ సరికానివి

**4. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

1. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌లో భాగంగా దేశంలో తొలిసారిగా హిమాచల్ ప్రదేశ్ లో గ్రీన్ హైడ్రోజన్ పైలెట్ ప్రాజెక్టును సట్లెజ్ జల్ విద్యుత్ నిగం లిమిటెడ్ ప్రారంభించింది.
2. శుద్ధమైన ఇంధన ఉత్పత్తిలో గ్రీన్ హైడ్రోజన్ కీలక పాత్ర పోషిస్తుంది.
3. గ్రీన్ హైడ్రోజన్ పైలెట్ ప్రాజెక్టు 8 గంటల సమయంలో నిత్యం 14కిలో గ్రాముల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేస్తుంది.
4. పైవన్నీ సరైనవి

**5. స్మార్ట్ అస్త్ర ప్రయోగానికి సంబంధించి సరైనటువంటి అంశాలను గుర్తించండి?**

1. స్మార్ట్ అనేది కొత్త తరం క్షిపణి ఆధారిత తేలికపాటి టోర్పిడో వ్యవస్థ
2. భారత నౌకాదళం కోసం రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ దీనిని అభివృద్ధి చేసింది.
3. జలంతర్గాములను ధ్వంసం చేయడానికి ఇది ఉపయోగపడుతుంది.
4. ఒడిస్సా తీరానికి చెరువలో గల ఒక దీవిలో ఈ ప్రయోగాన్ని నిర్వహించారు.

1. 1,2 మాత్రమే 2. 2,3,4 మాత్రమే
3. 1,3,4 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**6. ఈ క్రింది వాటిలో సరికాని అంశాలను గుర్తించండి?**

1. విమానయాన రంగం ద్వారా కార్బన్డయాక్సైడ్ ఉద్గారాలను ఎక్కువగా విడుదల చేస్తున్న వర్ధమాన దేశాలలో భారత్ మొదటి స్థానంలో ఉంది.
2. 2019లో అంతర్జాతీయ విమానయాన డేటా ఆధారంగా దీనిని లెక్కించారు.
3. 22 శాతం ఏవియేషన్ ఉద్గారాలతో అమెరికా మొదటి స్థానంలో, చైనా రెండో స్థానంలోనూ కలవు.
4. ఏవియేషన్ ఉద్గారాలలో మన దేశం వాటా దాదాపు మూడు శాతంగా ఉంది.

**7. వాయు కాలుష్య పరిమితులపై యూరోపియన్ పార్లమెంట్ ఇటీవల రూపొందించిన కొత్త నిబంధనలకు సంబంధించి సరైన అంశాలు?**

1. యూరోపియన్ పార్లమెంట్ కొత్త నిబంధనలను 2030 కు తప్పనిసరిగా అమలు చేస్తామని పేర్కొంది.
2. ప్రతి ఏటా యూరప్ లో వాయు కాలుష్యం వల్ల 3 లక్షల మంది మరణిస్తున్నారు.
3. పరిమితులు ఉల్లంఘించారనే కారణంతో ఫ్రాన్స్, పోలాండ్, ఇటలీ, రోమానియా తదితర దేశాలపై యూరోపియన్ పార్లమెంట్ చర్యలు తీసుకుంది.

1. 1,2 మాత్రమే సరైనవి 2. 2,3 మాత్రమే
3. 1,2 సరైనవి, 3 సరికానిది 4. పైవన్నీ సరైనవి

**8. గ్రీన్ నోబెల్ కు సంబంధించి ఈ క్రింది వాటిలో సరైనటువంటి అంశాలను గుర్తించండి?**

1. అడవులు గిరిజన హక్కుల కార్యకర్త అలోక్ శుక్ల ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.
2. చత్తీస్గడ్ లో 4.35 లక్షల ఎకరాలలో వ్యాపించి ఉన్న హసిదియో అడవుల్లో గనుల తవ్వకం జరగకుండా నిరోధించి జీవవైవిద్యానికి తోడ్పడ్డారు.
3. క్షేత్రస్థాయిలో బాగా పనిచేసే పర్యావరణ ఉద్యమ కారులకు దీనిని అందిస్తారు.




1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1,3 మాత్రమే 4. 1,2 మాత్రమే

**9. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

1. నోటి క్యాన్సర్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా సంభవి స్తున్న మరణాలలో మూడింట రెండో వంతు భారత్ లో ఉన్నాయి.
2. 2019 నుంచి 2022 మధ్య 36 నెలల కాలంలో క్యాన్సర్ చికిత్స పొందిన వంద మంది రోగులను టీఎంసీ అధ్యయనం చేసింది.
3. 91%మరణాలు లేదా నయం చేయలేని క్యాన్సర్లు 41.5% వయసు వారిలో సంభవిస్తున్నాయి.

1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**10. పారిస్ ఒప్పందంలో నిర్దేశించిన లక్ష్యాలకు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?**

1. పారిశ్రామికీకరణకు ముందు నాటితో పోలిస్తే భూతాపాన్ని 1.5 డిగ్రీల సెల్సియస్ కు తగ్గించాలని పారిస్ ఒప్పందం పేర్కొంది.
2. జర్మనీలోనే మేర్కెటర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆన్ గ్లోబల్ కామన్స్ అండ్ క్లైమేట్ చేంజ్ నేతృత్వంలోనే అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం ఈ పరిశోధన చేసింది.
3. దేశాలు ఇచ్చిన హామీలు అమలు చేస్తే 2030 నాటికీ మానవాళి 0.5 గిగా టన్నుల మేర కార్బన్ డయాక్సైడ్ ను తొలగించ గలుగుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు.
4. పైవన్నీ సరైనవి

**11. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

1. చిన్నపిల్లల్లో శ్వాసకోశ వ్యాధులు, న్యూమెనియాను నిర్ధారించేందుకు ఐఐటీ మద్రాస్ వైర్లెస్ డిటెక్టర్ ను ఆవిష్కరించింది.
2. సెమీ కండక్టర్ల చిప్ ల వినియోగం పెరుగుతున్న దృష్ట్యా రోగనిర్ధారణకు వీటిని ఉపయోగించడంతో రోగులను స్పర్శించకుండానే వ్యాధి తీవ్రతను తెలుసుకునేందుకు వీలవుతుంది.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1,2 మాత్రమే 4. ఏదికాదు

**12. వెస్ట్ నైల్ ఫీవర్ కు సంబంధించి ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

1. 1937లో తొలిసారిగా దీనిని ఉగాండాలో గుర్తించారు.
2. మన దేశంలో మొదటిసారిగా కేరళ రాష్ట్రంలో 2011లో గుర్తించారు.
3. ఈ వ్యాధి యొక్క లక్షణాలు జ్వరం, కండరాల నొప్పులు, తల తిరగడం, జ్ఞాపక శక్తి కోల్పోవడం వంటివి.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4.. పైవన్నీ సరైనవి

**13. శుక్ర గ్రహానికి సంబంధించి తాజా అధ్యయనంలో పేర్కొన్న అంశాలు?**

1. భూమికి పొరుగున ఉన్న శుక్ర గ్రహం చాలా పొడిగా ఉంటుంది. దీనికి గల కారణాలను ఇజ్రాయిల్ శాస్త్రవేత్తలు గుర్తించారు.
2. దాదాపు 100 కోట్ల ఏళ్ల కింద ఈ గ్రహం ఏర్పడినప్పుడు దానిపై కూడా భూమి మీద ఉన్న స్థాయిలో నీరు ఉండేది.
3. భూమ్మీద ఉన్న నీరు మొత్తాన్ని సేకరించి ఈ గ్రహం పైన పరిస్తే మూడు కిలోమీటర్ల లోతైన నీటి పొర ఏర్పడుతుంది.

1. 1 సరికాదు 2. 2 సరైంది
3. 1,2 సరైనవి 4. పైవన్నీ సరైనవి

**14. కేంద్ర ఆరోగ్య శాఖ ఇచ్చినటువంటి తాజా అధ్యయనాలకు సంబంధించి సరైన అంశం?**

1. భారతదేశంలో తట్టు టీకా పొందడానికి అర్హులైన చిన్నారులలో దాదాపు 12 శాతం మంది నిర్దేశిత రెండు డోసుల్లో కనీసం ఒక్క డోస్ కూడా పొందని వారు దాదాపు 12 శాతం ఉన్నారని తాజా అధ్యయనం పేర్కొంది.
2. అత్యంత తక్కువగా తమిళనాడు రాష్ట్రంలో కలరు.
3. అరుణాచల్‌ప్రదేశ్‌లోని పశ్చిమ సీయంగా జిల్లాలో 50 శాతం మంది చిన్నారులు ఒక్క డోస్ కూడా పొందలేదు.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**15. ఈ క్రింది వాటిలో సరికాని అంశాలను గుర్తించండి?**

1. ఎర్త్ యాక్షన్ పరిశోధన సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణంలో కలుస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు 60 శాతం కేవలం 12 దేశాల నుంచి వస్తుందని ఆ సంస్థ నివేదికలో పేర్కొంది.
2. ప్రస్తుతం ఏటా 45 కోట్ల టన్నుల మేర ప్లాస్టిక్ ఉత్పత్తి జరుగుతోంది.
3. పరిశ్రమల నుంచి బయటకు వస్తున్న ప్లాస్టిక్ లో 35% ఆహారం, పానీయాలు, వస్తువుల ప్యాకేజింగ్ కోసం వినియోగిస్తున్నారు.

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**16. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

1. డెంగీ కట్టడికి రూపొందించిన రెండో టీకా కు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆమోదం తెలిపింది.
2. ఈ ఏడాది ఆసియా లాటిన్ అమెరికా దేశాలలో, డెంగీ విజృంభణ పెరిగిన నేపథ్యంలో ఈ అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది.
3. జర్మనీ దేశానికి చెందిన ఔషధ సంస్థ ఈ టీకాను అభివృద్ధి చేసింది.
4. 2022లో ఐరోపా ఔషధ సంస్థ నుంచి ఆమోదం పొందడం జరిగింది.

1. 1,3,4 సరైనవి 2. 1,2,3 సరైనవి
3. 2,3,4 సరైనవి 4. ఏదికాదు

**17. జపాన్ ఆవిష్కరించిన 6జీ డివైజ్ కు సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?**

1. 5జీ ఇంటర్నెట్ తో పోలిస్తే 20 రెట్లు అత్యధిక వేగాన్ని కలిగి ఉండే 6జీ డివైజ్ ను జపాన్ లోని టెలికాం కంపెనీలు సంయుక్తంగా తయారుచేసాయి.
2. 200 అడుగుల ప్రాంతాన్ని కవర్ చేసేలా 6జీ సేవలు అందించడం ఈ పరికరం యొక్క ప్రత్యేకత.
3. ఇది ఒక ప్రత్యేకమైన పరికరం.
4. భారత్ లో 5జీ సేవలు కొన్ని నగరాలకు పరిమితం కావడం జరిగింది.

1. 1,3 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 3 మాత్రమే 4. పైవన్నీ సరైనవే

**18. ఈ క్రింది వాటిలో సరికాని అంశాలను గుర్తించండి?**

1. కార్బన్డయాక్సైడ్ తో పాటు పలు గ్రీన్ హౌస్ వాయువు లను శోషించుకునే, కాలుష్యాన్ని తగ్గించ గలిగే, సరికొత్త పదార్థాన్ని. యూకే చైనాకు చెందిన శాస్త్రవేత్తలు కనుగొన్నారు.
2. ధ్రువ అణువులు సమృద్ధిగా ఉండే ఈ పదార్థాన్ని కేజ్ ఆఫ్ కేజీస్ గాపేర్కొన్నారు.
3. తేమ, తడి వాయు ప్రవాహాల నుంచి కార్బన్ డయాక్సైడ్ ను ఇది గ్రహిస్తుంది.
4. అత్యంత శక్తివంతమైన సల్ఫర్ హెక్సా ఫ్లోరైడ్ ను కూడా ఇది శోషించుకుంటుంది.

1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 3,4 మాత్రమే 4. పైవన్నీ సరైనవి

**19. జీవశాస్త్ర ఎరువులను అందించే బయో సైన్స్ సంస్థ ఇనేరా బీ తన ప్రచార కర్తగా ఇటీవల ఏ క్రికెటర్ ను నియమించుకుంది?**

1. విరాట్ కోహ్లీ 2. రోహిత్ శర్మ
3. మహేంద్ర సింగ్ ధోని 4. రవీంద్ర జడేజా

**20. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**

1. ఆగ్నేయ ఆసియాలో రక్తపోటు బాధితులు 29.4 కోట్ల మంది కలరు అని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.
2. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయ ఆసియా రీజనల్ డైరెక్టర్‌గా సైమా వాజేద్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.
3. దాదాపు అయిదుగురిలో ఒకరికి తమ రక్తపోటు నియంత్రణలో ఉండదని పేర్కొన్నారు.

1. 1,2 మాత్రమే 2. 2,3 మాత్రమే
3. 1,3 మాత్రమే 4. ఏదికాదు

**జవాబులు:** 1)1 2)4 3)3 4)4 5)4 6)1 7)4 8)3 9)4 10)4 11)2 12)4 13)1 14)4 15)3 16)1 17)1 18)4 19)3 20)1



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S. V అకాడమీ,
తిరుపతి.

# ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



మంగళగిరి, టౌన్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలను మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెన్ భవన్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, మహిళలకు పంచి పెట్టారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలు నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేశారు. పేద ప్రజలకు అండగా ఉంటూ తల్లి లాంటి ఆప్యాయతను చూపుతున్న నారా భువనేశ్వరి దేవుడు ఆశీస్సులతో ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకిదేవి, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ నారా భువనేశ్వరి ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్‌గా వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపడంతో పాటు హెరిటేజ్ సంస్థను విజయపథంలో నడిపి వ్యాపార రంగంలో మహిళలకు ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల్ని ఆదుకోవడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ముందుండేలా చేస్తూ భువనేశ్వరి అందిస్తున్న సేవలు సదా ప్రశంసనీయమన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో మృతి చెందిన కుటుంబాలను నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా నారా భువనేశ్వరి ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు ఆయా కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు. భువనేశ్వరి భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవ చేయాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరి, మంగళగిరి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, తాడేపల్లి మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు బొర్రా కృష్ణ వందన, నియోజకవర్గ, పట్టణ, మండల మహిళ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు విరాళం

## రూ.30వేల అందించిన కంచర్ల అన్నపూర్ణ

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ సతమతమవుతూ కుటుంబ పోషణకు. సరిపోతున్న నేటి తరుణంలో తను పనిచేస్తున్న పాఠశాలకు విరాళమును అందించి తన ప్రతిభను చాటుకున్న ఉపాధ్యాయురాలను నేడు దుగ్గిరాలలో ఘనంగా సత్కరించి సన్మానించడం చాలా అభినందనీయం. దుగ్గిరాల బాలికల పాఠశాలలో ఉపాధ్యాయురాలు కంచర్ల అన్నపూర్ణ పదవీ విరమణ సందర్భంగా 30,000వేల రూపాయల విలువ గల సిసి కెమెరాలను అందించినట్లు పాఠశాల హెచ్ఎం శోభా దేవి తెలిపారు. జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కంచర్ల అన్నపూర్ణ ఉద్యోగ విరమణ సందర్భంగా పనిచేసిన జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు 30000 రూపాయలు విలువ గలిగిన 8 సీసీ కెమెరాలను జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలకు అందజేశారు. ఉపాధ్యాయులు కంచర్ల అన్నపూర్ణను ఉపాధ్యాయులు విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి, ధన్యవాదాలు తెలియజేశారు.



# అసెంబ్లీ సమావేశాలకు జగన్ హాజరయ్యేనా..!!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



వైసీపీ సభ్యులను పూర్తిగా అవమానించే అవకాశాలు ఉంటాయని భావించే జగన్ అసెంబ్లీకి దూరం అని అంటున్నట్లుగా తెలుస్తోంది. ఒకనాటి ఉద్యానవనమూ నేడు కనమూ అని వైసీపీ నేతలు పాడుకోవాల్సి వస్తోంది. ఒకనాడు 151 సీట్లతో అసెంబ్లీ అంతా పరచుకున్న వైసీపీ కేవలం 11 మందితో ఒక మూలన విసిరేటట్టుగా ఉండాల్సి వస్తుంది. అంతే కాదు మాట్లాడేందుకు అవకాశం ఉండదని వైసీపీ భావిస్తోంది. ఇక ప్రతిపక్ష హోదా మీద కచ్చితంగా రూల్స్ ప్రకారం ప్రతీ అంశం మీద చర్చను ప్రారంభించే అవకాశం వస్తుంది. కానీ ప్రతిపక్ష పాత్ర కంటే తక్కువ సంఖ్యాబలం ఉంది. దాంతో స్పీకర్ మైక్ ఇస్తేనే మాట్లాడాల్సి ఉంటుంది. ఒక విధంగా అసెంబ్లీకి వెళ్లడం అంటేనే వైసీపీకి కొత్త భయాలు పుట్టుకుని వచ్చేలా పరిస్థితి ఉంది అని అంటున్నారు.దాంతో వైసీపీ ఏకంగా అసెంబ్లీకి దూరంగా ఉంటుందని అంటున్నారు. దానికి వైసీపీ అధినేత మనోగతం కూడా బలాన్ని ఇస్తోంది. ఆయన తాజాగా పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో చేసిన కామెంట్స్ చూస్తే అచ్చం చంద్రబాబు మాదిరిగానే కౌరవ సభతో పోల్చారు. జగన్ ఓడిపోయారు కానీ చావలేదు, చచ్చేటట్లుగా కొట్టాలి అని అన్న వ్యక్తులు స్పీకర్ స్థానంలో ఉండబోతున్నారు అని అయ్యన్నపాత్రుడిని ఉద్దేశించి అన్నట్లుగా తెలుస్తోంది. ఇలాంటి వ్యక్తుల మధ్య అసెంబ్లీకి వెళ్ళి చేసేది ఏమీ లేదు అని జగన్ తేల్చేసినట్లుగా కనిపిస్తోంది. పైపెచ్చు నిండు అసెంబ్లీలో వైసీపీని టార్గెట్ చేయడం ఖాయమన్న భావన వ్యక్తం అవుతోంది. ఇప్పటికే కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వం అవినీతి అక్రమాలు అంటూ మీడియా ముందు మాట్లాడుతోంది. దాంతో ఈ సభలో సంజాయిషీ కూడా తీసుకోరు, వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినా మైకులు ఇవ్వరు. అసెంబ్లీలో అతి తక్కువ మంది సభ్యులు చేసేది ఏమీ ఉండదని జగన్ ఒక అభిప్రాయానికి వచ్చినట్లుగా కనిపిస్తోంది అని అంటున్నారు. అసెంబ్లీకి వెళ్ళి ప్రత్యేకంగా ప్రజలకు మేలు ఏదో చేయగలుగుతామన్న నమ్మకం అయితే లేదు అని జగన్ భావనగా ఉంది అని అంటున్నారు. ప్రజలతో కలసి పోరాటాలు చేయడమే మేలు అని జగన్ ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. కొత్త ప్రభుత్వం మీద కాలం గడచే కొద్దీ మోజు తగ్గి అసంతృప్తి పెరుగుతుందని అపుడు కచ్చితంగా జనాల మూడ్ బట్టి వారితో కలసి పోరాటాలు చేదామని జగన్ అన్నట్లుగా చెబుతున్నారు. శిశుపాలుడి తప్పులు మాదిరిగా ఒక్కోటి లెక్క కట్టి జనంతోనే ప్రభుత్వం మీద సమర శంఖం పూరిద్దామని జగన్ అంటున్నట్లుగా తెలుస్తోంది. టీడీపీ కూటమి ప్రభుత్వం పాపాలు పండే రోజుల కోసం వేచి చూడడమే బెటర్ అని జగన్ అంటున్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే గత అసెంబ్లీలో మాటల దాడి కాస్తా మరింత ముదిరి దాడులు కూడా చోటు చేసుకున్నాయని అంటున్నారు. దాంతో ఈసారి అసెంబ్లీలో మొత్తం టీడీపీ కూటమి ఉన్న నేపధ్యంలో కచ్చితంగా ఇబ్బందులు రాజకీయంగా రావచ్చు అన్న ఆలోచనలు ఉన్నట్లుగా చెబుతున్నారు. వైసీపీ సభ్యులను పూర్తిగా అవమానించే అవకాశాలు ఉంటాయని భావించే జగన్ అసెంబ్లీకి దూరం అని అంటున్నట్లుగా తెలుస్తోంది. వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. ఇందులో కొత్తగా గెలిచిన వారు సైతం ఉన్నారు. వారికి అసెంబ్లీ ముచ్చట లేకుండా పోతుందా అన్న చర్చ అయితే సాగుతోంది. కానీ ఏపీ అసెంబ్లీ తీరు చూస్తే ఏకపక్షంగా ఉంది. దాంతో ఎవరూ సభలో కనీసం వెళ్ళి ఉండలేని పరిస్థితి అని అంటున్నారు. దాంతో ఈ టెర్మ్ కి సభకు టీడీపీకి కూటమికి రాసిచ్చేయాలని వైసీపీ డిసైడ్ అయింది అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే ఈసారి అసెంబ్లీలో జగన్ అండ్ కో కనిపించే అవకాశాలు అయితే లేవు అని అంటున్నారు. కొత్త అసెంబ్లీ స్టార్ట్ అవుతున్న వేళ ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం వేళ వైసీపీ తన స్టాండ్ ఏంటో చెప్పకనే చెప్పేసింది అని అంటున్నారు.

# ఏపీ అంటే అమరావతి.. పోలవరం

(మొదటి పేజీ తరువాయి)

ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాదు. కేంద్ర నిధులతో పోలవరం నిర్మించాల్సి ఉంది.

**పోలవరం సందర్శించాక చాలా బాధేస్తోంది**

ప్రజావేదికను కూల్చి జగన్ పాలన ప్రారంభించారు. పవిత్ర జలాలు, మట్టి తీసుకొచ్చి ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతం కాబట్టి ఆ మట్టే మనల్ని కాపాడింది. పవిత్రమట్టి చూసిన తర్వాత అదే అనిపించింది. కొన్ని అల్లరిమూకలు ఇక్కడ ఏర్పాటు చేసిన నమూనాలను కూడా ధ్వంసం చేశాయి. అమరావతి రైతులు వాటిని కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. పైపులు, రోడ్లు, మట్టిని దొంగతనం చేస్తున్నా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎక్కడ కట్టిన బిల్డింగులు అలాగే ఉన్నాయి. ఐకానిక్ కట్టడాలన్నీ నిలిచిపోయాయి. ఎలాంటి మార్పు చేయలేదు. పూర్తి కావాల్సిన ఎన్నో పనులు నిలిపివేశారు. ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు, అసెంబ్లీ బిల్డింగ్ ఉండాల్సిన చోట తుమ్మచెట్లు మొలిచాయి. రాజధాని పూర్తయి ఉంటే (చిత్రాన్ని చూపించారు) ఈ పాటికి ఇలా ఉండేది. కేంద్రం ఇచ్చిన ప్రోత్సాహంతో రాష్ట్రంలోని ప్రాంతాల్లో 11 కేంద్రీయ విద్యాసంస్థలు ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఆనాడే స్పష్టమైన విధానం ప్రకటించాం. శివరామకృష్ణ కమిటీ చెప్పినట్లుగా సెంట్రల్‌లో అమరావతిని ఏర్పాటు చేశాం. అయినా రాజధానిపైన బురదజల్లే ప్రయత్నం చేశారు. అమరావతి బ్రాండ్‌ను దెబ్బతీయాలని చూశారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ అని ఆరోపించారు. విషం చిమ్మి సింగపూర్ కన్సార్టియంను తరిమేశారు. ఇక్కడి రైతులు స్వచ్ఛందంగా భూములిస్తే వారిపై ఎన్నో అపవాదులు వేశారు. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడారు. అయిదేళ్ల తర్వాత మీ రాజధాని ఏది అని అడిగితే చెప్పుకోలేని పరిస్థితికి తీసుకొచ్చారు. ఇలాంటి వ్యక్తులకు ఓటేసిన వారు ఆలోచించుకోవాలి. అమరావతి, పోలవరం మాకేం సంబంధం అనుకోవద్దు. తెలుగుజాతి గర్వంగా తలెత్తుకునేలా రాజధాని నిర్మాణం ఉండాలి. కర్నూలును ఆధునిక నగరంగా తయారు చేయాలి. 70–80 దేశాల్లో తెలుగు ప్రజలు అమరావతిని నాశనం చేయడంపై నిరసన తెలిపారు. రౌడీయిజం రాజకీయాల్లో లేకుండా చేస్తాం. అలాంటి వారిని ఉక్కుపాదంతో అణచివేస్తాం. రుషులు తపస్సులు చేసిన ప్రాంతం రుషికొండను నాశనం చేశారు. ఖజానా మొత్తం ఖాళీ అయ్యింది. లెక్కలు చూపించి.. చూపించకుండా ఎన్నో చోట్ల అప్పులు తీసుకొచ్చారు. హిరోషిమా, నాగసాకిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజావేదికను జగన్ విధ్వంసానికి గుర్తుగా అలాగే ఉంచుతాం.గత సీఎంలు చేతనైతే అభివృద్ధి చేశారు. లేకుంటే ఊరుకున్నారు. జగన్‌లా చేయలేదు.” అని చంద్రబాబు తీవ్ర స్థాయిలో గత వైకాపా ప్రభుత్వంపై మండిపడ్డారు.

# గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాల్లో ఎన్ని నిర్వహించారు, అందుకు సంబందించిన వివరాలను తెలియ చేశారు. క్షేత్రస్థాయిలో ఉపాధి మేట్లు పరిధిలో జరిగిన పనులు, వాటి వివరాలు, ఉపాధి హామీ పనుల పురోగతి, నిధులు ఏ మేరకు సద్వినియోగం అయ్యాయి, దుర్వినియోగానికి సంబంధించిన కేసులను వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ఉపాధి హామీ పథకంలో నిధులను సద్వినియోగం చేసుకొంటేనే సత్ఫలితాలు వస్తాయని, ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతంగా గ్రామీణ అభివృద్ధి కోసం ఎలా వినియోగించుకోవచ్చు అనే అంశంపై చర్చించారు. సోషల్ ఆడిట్ పక్కాగా జరగాలని, గ్రామాల్లో సోషల్ ఆడిట్ సభలు ప్రోటోకాల్ ను అనుసరించి ఓ పద్ధతి ప్రకారం నిర్వహించాలని చెప్పారు. అలాగే ఉపాధి హామీ నిధులు ఏమాత్రం దుర్వినియోగం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ పక్కగా ఉండాలని ఆదేశించారు.

# బ్యాంక్ మేనేజర్ మునివర్మకు సత్కారం



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ : బదిలీపై వెళ్తున్న గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ యూనియన్ బ్యాంక్ మేనేజర్ మునివర్మ ను పలువురు బుధవారం ఘనంగా సత్కరించారు. గత మూడు సంవత్సరాలుగా మునివర్మ బ్యాంకు ద్వారా ప్రజలకు, రైతులకు విశేష సేవలు అందించారని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా పూలమాల, శాలువాతో ఆయన్ని ఘనంగా సత్కరించారు

## తెనాలిలో అమ్మ హోటల్ ప్రారంభం



**తెనాలి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సుల్తానాబాద్‌లో జనగం డేవిడ్ ఏర్పాటు చేసిన అమ్మ హొటల్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,హార్వెస్ట్ ఇండియా అధినేత డాక్టర్ కత్తెర సురేష్ గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, తెదేపా నాయకులు, మాస్ వ్యవస్థాపకులు సుద్దపల్లి నాగరాజు, డాక్టర్ డేవిడ్ యస్వంత్, ఫాదర్ స్లివా, తెదేపా నాయకులు రావి చిన్ని, గుమ్మడి సంపత్, రేపూడి సురేష్, రాజీవ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్‌వాడీ బడిబాట

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు పొత్తూరు 26వ డివిజన్ పరిధి నాయుడుపేటలో అర్బన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గురువారం అంగన్వాడి బడి బాట కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా అర్హులైన కొత్త చిన్నారులను అంగన్వాడీల్లో చేర్చుకుంటున్నట్లు సూపర్ వైజర్ జ్యోతి తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కమల, ప్రశాంతి, రాధా రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## బీసీజీ వ్యాక్సిన్‌ను తీసుకున్న కాలనీవాసులు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని 11 వ వార్డులో గల నాయి బ్రాహ్మణ కాలనీలో గురువారం వందమంది టీకాను వేయించు కున్నారు. ఆశా వర్కర్లు ఇంటింటికి తిరిగి టీకా యొక్క విశిష్టతను తెలియ పరచగా 18 నుండి 60 ఏళ్లు నిండిన వారందరూ వ్యాక్సిన్ ని తీసుకున్నారు సూపర్వైజర్ ఎండి కాజా పర్యవేక్షించగా ఏఎన్ఎం లీలాకుమారి, ఆశ వర్కర్లు సుకుమారి, విమల, మాలతి స్వరూప, సునీతలు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బస్సులపై కేసు నమోదు




**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** పర్మిట్ కండిషన్ ఉల్లంఘించిన 15 విద్యాసంస్థల బస్సులపై గురువారం రవాణా శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఉప రవాణా శాఖ కమిషనర్ షేక్ కరీం ఆదేశాలతో గుంటూరు పరిసర ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలల బస్సులను అధికారులు తనిఖీ చేశారు. ఫిట్నెస్ సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్స్, పర్మిట్లు తదితర అంశాలను పరిశీలించారు.

## రెవెన్యూ మంత్రి అనగానిని కలిసిన గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ సచివాలయం – వెలగపూడిలో రెవిన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనగాని సత్య ప్రసాద్‌ని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి గురువారం కలిసి శభాకాంక్షలు తెలిపారు..





# రాజధానిలో ముఖ్యమంత్రి సుడిగాలి పర్యటన

- అమరావతిని విధ్వంసం నుండి కాపాడాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**తుళ్లూరు, మేజర్ న్యూస్ :** రాజధాని అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సుడిగాలి పర్యటన చేశారు గురువారం ఆయన ప్రజా వేదికను కూల్చిన ప్రదేశాల నుండి పర్యటన ప్రారంభించారు. రాజధానిలో ఉన్నటువంటి స్థితిగతులను తెలుసుకునేందుకు అధికారులతో ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతి ప్రాంతంలో పర్యటించారు. సిఎం ముందుగా ఉండవల్లిలో నాటి ప్రభుత్వం కూల్చివేసిన ప్రజావేదికను సందర్శించారు. అనంతరం ఉద్దండరాయునిపాలెం లో రాజధాని శంకుస్థాపన ప్రాంతానికి వెళ్లి అక్కడ మోకరిల్లారు అమరావతి ప్రాంత రైతాంగం ఆయనను కలిసి సంతోషం వ్యక్తం చేశారు మహిళలు పెద్ద ఎత్తున ఆయనకు అభివాదం చేశారు సిఎం...తరువాత రాజధానిలోని వివిధ భవనాలను, నిర్మాణాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంట రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్ర కుమార్ రాజధాని ప్రాంతా జేఏసీ నేతలు రైతులు సిఆర్డిఏ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ అమరావతి ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేయాల్సి ఉండగా గత పాలకులు విధ్వంసం చేశారని ఆగ్రహం వెలిబుచ్చారు అమరావతి ని అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

# ఏపీలో స్టూడియోల నిర్మాణానికి ముందుకు రావాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

అద్భుతమైన ప్రకృతి వనరులు ఉన్న రాష్ట్రం ఏపీ అని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అధికార యంత్రాంగంతో కలిసి రాష్ట్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తానని. వెల్లడించారు. పర్యాటకశాఖ మంత్రిగా సచివాలయం రెండో బ్లాక్‌లో కందుల దుర్గేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం వంటి వాటిని విస్తృతంగా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాలుగా విరాజిల్లాల్సిన ప్రాంతాలను వైకాపా ప్రభుత్వం విస్మరించిందన్నారు. అదృష్టవశాత్తూ రాష్ట్ర ప్రజానీకం వైకాపాకి గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. పర్యాటక రంగాన్ని ఉపయోగించుకొని నిధులు సమకూర్చుకునే విధంగా ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. కోనసీమ సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అనేక సినిమా షూటింగ్‌లు జరిగాయని, రాబోయే రోజుల్లో కోనసీమను అద్భుతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. సినిమా షూటింగ్‌లు పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీలో స్టూడియోల నిర్మాణం కోసం ముందుకు రావాలని నిర్మాతలకు ఆహ్వానం పలికారు. రాబోయే రోజుల్లో పర్యాటక రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.

మంత్రి కందుల దుర్గేష్



# చిన్నారులకు సైన్స్ అండ్ టెక్నాలజీపై ఆసక్తి పెంచుదాం

**2047 విజన్ డాక్యుమెంటుకు అనుగుణంగా పని చేద్దాం**

**ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ అధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించే దిశగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ అధికారులు పని చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. తనకు కేటాయించిన శాఖలపై వరుస సమీక్షల్లో భాగంగా పవన్ కళ్యాణ్ గురువారం సాయంత్రం రాష్ట్ర శాస్త్ర సాంకేతిక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విజన్ 2047కు అనుగుణంగా భవిష్యత్ ఇన్నోవేషన్ కు అనుగుణంగా పిల్లలను తగిన నైపుణ్యవంతులుగా తీర్చే దిద్దే ప్రయత్నం వేగంగా సాగాలని స్పష్టం చేశారు. పిల్లలకు శాస్త్ర సాంకేతిక అంశాలపై ఆసక్తి కల్పించడంపై ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాల్లో చాలా ప్రతిభ ఉంటుందని దానిని వెలికితీసేలా భారీ వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించడానికి సన్నద్ధం కావాలని సూచించారు. పిల్లలను పూర్తి స్థాయిలో నైపుణ్యవంతులుగా తయారు చేయడమే కాకుండా వారు శాస్త్రవేత్తలుగా



మారేందుకు అవసరం అయిన ప్రోత్సాహం అన్ని విధాలుగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వైజ్ఞానిక ప్రదర్శనలు పూర్తి స్థాయిలో జరగాలని దీనివలన రాబోయే తరాల్లో సైన్స్ పట్ల మక్కువ పెరుగుతుందని చెప్పారు. శాఖపరమైన అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా రాజమండ్రి ఎస్ఆర్ఎస్సీ ప్రాంతీయ వైజ్ఞానిక కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉన్న విషయాన్ని అధికారులు తెలిపారు. కేంద్రాన్ని త్వరలోనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువద్దామని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

# పర్యావరణం ను కాపాడుదాం మానవుని ఆయుష్ పెంచుదాం









పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల పన్నెండు నుంచి జరుగుతున్న ఎకో క్లబ్ పర్ మిషన్ లైఫ్ కార్యక్రమాలు గురువారం సాయంత్రం ముగిసాయి.ప్రకృతికి మానవునికి గల సంబంధం, పర్యావరణ పరిరక్షణకు చేపట్టాల్సిన చర్యలను విద్యార్థులకు తెలియజేశారు.పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.పన్నెండువ తారీఖున "ఆరోగ్యకరమైన జీవనశైలిని"ఎలా అలవర్చుకోవాలో విద్యార్థులకు వివారించారు.ప్రకృతి సంబంధిత పరిశీలనలకు విద్యార్థులు గ్రామంలో క్షేత్ర పర్యటన చేశారు.శుక్రవారం "రెడ్యూస్ వేస్ట్"అనే అంశాన్ని విద్యార్థులకు వివారించి వ్యర్థాలను పారవేయడం కోసం వ్యర్థాలను వేరు చేయడం నేర్పించి, తడి మరియు పొడి చెత్త కోసం పాఠశాలలో రెండు బిన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు.వ్యర్థాలను ఎలా రీ-సైకిల్ చేయాలో విద్యార్థులకు వివారించారు. శనివారం" ఇ వేస్ట్"అనే అంశాన్ని విద్యార్థులకు వివారించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పారవేయడం మరియు తిరిగి ఉపయోగించడంకోసం సేకరణ చేయడం లాంటి అంశాలు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.సుస్థిర ఆహార వ్యవస్థను అవలంబించడం అనే అంశం పై విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్ లో ఆకుకూరలు, కాయగూరలు పోషణ,ఆర్గానిక్ పద్ధతిలో మొక్కలను ఎలా పెంచాలో వివరించారు. బుధవారం సేవ్ ఎనర్జీ అనే అంశం మీద అవగాహన కల్పించారు. చివరి రోజైన గురువారం సేవ్ వాటర్ "అనే అంశాన్ని విద్యార్థులకు వివారించి నీటి సంరక్షణ ఆవశ్యకతను, కుళాయిలు, నీటి పైపులు,ట్యాప్ ల లీక్‌లను తనిఖీ చేసి నీటి వృదాను ఎలా నివారించాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు అన్నపు రెడ్డి శ్రీనివాస రెడ్డి, పీసి చైర్మన్ జీ.శ్రీనివాస రెడ్డి,పీడి అరుణశ్రీ,ఎకో క్లబ్ టీచర్ కె.కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, పాల్గొన్నారు.

## పవర్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా పెరుమాళ్ళ మునెయ్య



మాచర్ల, మేజర్‌న్యూస్

పవర్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా పెరుమాళ్ళ మునెయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఫౌండేషన్ వ్యవస్థాపకలు న్యాయవాది జి జయనందరావు చేతులమీదుగా గురువారం నియామక పత్రాన్ని అందుకున్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన పెరుమాళ్ళ మునెయ్య మాట్లాడుతూ సమాజంలో పేదలను గుర్తించి వారికి ఆర్థిక సాయంతో పాటు నిత్యవసర సరుకులను అందజేయడమే సంస్థ లక్ష్యమన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన . పవర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, న్యాయవాది జి.జయానంద రావుకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి ఒక్కరూ తోటి వారికి సహాయం చేయట మంచిదని అన్నారు.నిత్యం అందుబాటులో ఉండి రాష్ట్రవ్యాప్తంగా ఫౌండేషన్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన మునెయ్యను ఎర్రగొర్ల సాంబశివరావు యాదవ్, రాజు యాదవ్ అభినందించారు.

# సజ్జలు సాగుపై పరిశోధనకు డాక్టరేట్



నరసరావుపేట మేజర్ న్యూస్

పట్టణంలోనే ప్రకాష్ నగర్ కు చెందిన యదువంశ భీష్మబోయిన సుబ్బారావు మనవరాలు నందిని ప్రియా యాదవ్ ఆచార్యా ఎన్జీరంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసినట్లు ఆమె తల్లిదండ్రులు కేంద్రీయ విద్యాలయ టీచర్ బి.ఆర్.వి.కె. స్వామి, పద్మకుమారి ఈరోజు తెలియజేశారు. ఈమె మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో సజ్జపంట ఎండను తట్టుకొని వర్షాధారత ప్రాంతంలో ఎక్కువ దిగుబడి వచ్చే విత్తనం కోసం చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ వచ్చిందన్నారు. హైదరాబాద్లోని ఐ.సి.ఎ.ఆర్. -ఐ.ఐ.ఎమ్.ఆర్. సంస్థలో పరిశోధనలు చేసినట్లు ఆమె తెలిపారు. డా? పి. సంజనారెడ్డి ప్రిన్సిపల్ సైంటిస్ట్ తనకు గైడ్ గా ఉన్నారని తెలిపారు. తను మాట్లాడుతూ తనకు పెళ్ళి అయిన తర్వాత రాయలసీమలో ఉండటం వలన ఇక్కడ రైతులు పంటలు ఎక్కువగా వర్షాధారతవి పండించడం చూసి వారి కోసం ఎక్కువ దిగుబడితోపాటు ఎండలను తట్టుకొని నిలబడి ఉండేటట్లు రాజస్థాన్ నుండి తెప్పించిన సజ్జ విత్తనం, తెలంగాణాలో ఉన్న సజ్జ విత్తనంతో కలిపి క్రొత్త విత్తనం కోసం పరిశోధనలు చేసానని తెలిపారు. ఈ అవార్డు పొందడంలో సహకరించిన భర్త ట్రైనీ తహశీల్దార్ మరకా క్రాంతి కుమార్, అత్తయ్య మామయ్యలకు కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలియచేశారు. ఈమెను మరకా సుర్యానారాయణ రెడ్డి - నాగలక్ష్మి, పిచ్చేశ్వరరావు, (అద్వకేట్) -ధనలక్ష్మి, మేజర్ శ్రీరామకృష్ణం రాజు-వీణాపాణి (టీచర్), నరసింహస్వామి-ఉమా మహేశ్వరి, రాంబాబు - అనూరాధ మరియు కుటుంబ సభ్యులు అభినందించారు.


## తల్లి బిడ్డ మరణంకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవు



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్

విజయపురి సౌత్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో రెండు రోజులు క్రితం జరిగిన బాలింత, బిడ్డ మరణానికి కారణమైన వారిపై సమగ్రత విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి మీ రంగారావు తెలిపారు. పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తల్లి, బిడ్డ మరణం పై సమగ్రత విచారణ జరుపుటకు తానే స్వయంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చారని తన విచారణలో 17వ తారీకు పావని అనే బాలింతరాలు ఆరోగ్య కేంద్రంలో చేరిందని తెలిపారు. బాలింతరాలకు అధిక బీపీ ఉండటంతోపాటు కడుపులో పెద్దగా పెరగటం వల్ల ఉమ్మనీరు తాగటంతో బేబీకి ఊపిరి ఆడక మగ శిశువు చనిపోయాడు, పెద్ద బేబీ కావడంతో ప్రసవంలో అధిక రక్తస్రావం జరిగి తల్లి కూడా మరణించింది అని తెలియజేశారు. ప్రసవం చేయడంలో చిన్న చిన్న లోపాలు తోపాటు బాధ్యత రహితంగా ఉండి కొత్త డాక్టర్లు అయి ఉండటం వారికి ఒక సంవత్సరం అనుభవమే కలిగి ఉండటంతో అడ్మినిస్ట్రేటివ్ అవగాహన లోపంతో జరిగిందని, పూర్తి బాధ్యత డాక్టర్లపై ప్రసవం చేసిన నర్సులపై ఉంటుందని అన్నారు. ఇలా జరగటం చాలా బాధాకరమని ఇలాంటి సంఘటనలు మరల భవిష్యత్తులో జరగకుండా సమగ్రత విచారణ జరపాలని ముగ్గురితో కూడిన ఎంక్వయిరీ కమిటీ వేశాము అని తెలిపారు. ఈ కమిటీలో సివిల్ సర్జన్ గైనకాలజిస్ట్, సివిల్ సర్జన్ పీడియాట్రి, సివిల్ సర్జన్ జనరల్ డాక్టర్లతో కూడిన కమిటీ వేశామని, ఈ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం బాధ్యులైన డాక్టర్లు, నర్సులకు కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితురాలు కుటుంబానికి న్యాయం చేయుటకు వారి కుటుంబంలో ఒకరికి హాస్పటల్లో ఒక ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చామని అన్నారు. బాధ్యులైన వారిపై కేసు నమోదు చేసి బాలింతను, బిడ్డను పోస్టుమార్టం చేశామన్నారు గత మూడు సంవత్సరాల నుంచి హాస్పిటల్లో ఎన్నో ప్రశ్నలు చేసి మంచి పేరు తెచ్చుకున్నామని ఇలాంటి సంఘటన జరగటం దురదృష్టకరమని మాకు ఎంతో బాధాకరమైన విషయమని, ఇలాంటి సంఘటన భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకుంటామని పత్రికా విలేకరులకు తెలియజేశారు.

### రెవెన్యూ మంత్రి సత్య ప్రసాదను కలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టిన అనగాని సత్యప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన పెదకూరపాడు నియోజ కవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్.

- మేజర్‌న్యూస్, పెదకూరపాడు

### ఎంపీ శ్రీకృష్ణదేవరాయలను కలిసిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు ని వారి నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .

- మేజర్‌న్యూస్, పెదకూరపాడు

# ఆరోగ్య.. యోగం

# ఒంటికి యోగా మంచిదేగా..

## మానసిక ప్రశాంతత, ఆరోగ్యం యోగాతో సాధ్యం



సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్

యోగా.. యోగా.. ఇప్పుడు ప్రతి ఒక్కరికి బాగా సుపరిచితమైన పదం. అసలు యోగా అన్న పదం 'యజ్' అన్న సంస్కృత పదం నుంచి వచ్చింది. యోగా ఉంటే కలిసి ఉంచడం, చేర్చడం, జతకట్టడం, మనసు స్థిరత్వాన్ని పొందేందుకు నేరుగా ఉపయోగించే సాధన అని అర్థం. మానసిక ఒత్తిడి తగ్గించుకుని ప్రశాంత జీవనాన్ని పొందే అవకాశం యోగా ద్వారానే కలుగుతుంది. యోగాను వెల కట్టలేని అమూల్యమైన పురాతన భారతీయ సంప్రదాయంగా పేర్కొంటున్నారు. శరీరం, మనసును ఒక్కటిగా చేసి ఆలోచనలను, చర్యలను నియంత్రిస్తుంది. వ్యక్తిలో నిగ్రహాన్ని పెంచి మనిషి, ప్రకృతి మధ్య సామరస్యాన్ని పెంపొందిస్తుందన్నారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవనవిధానం, నైతిక, స్వీయ నియంత్రణ కలుగుతుంది.

**యోగా వేసేముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

యోగా సాధన చేయాలనుకునే విద్యార్థులు ముందుగా నిపుణుల చేత సరైన తర్ఫీదు, సూచనలు తీసుకోవాలి. మొదటిసారి యోగా సాదన చేసేవారు తప్పకుండా వైద్యు డి అనుమతి తీసుకోవాలి. వివిధ రకాల అనారోగ్య సమ స్యలు ఉన్న వారు కొన్ని రకాల వ్యాయామాలను చేయకూ డదు. అనారోగ్యంతో బాధపడుతుంటే ఆరోగ్యం కుదుట పడిన తర్వాతే యోగా సాధన చేయాలి. హృద్రోగులు, రక్తపోటు ఉన్న వారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసు కోవాలి. మొదటిగా సాదన




చేసేవారు ప్రాథమిక దశలో సరళమైన యోగాసనాలను చేయాలి. క్రమంగా అనుభవం ఏర్పడిన తర్వాత క్లిష్టమైన యోగాసనాలు కూడా చేయ్యొచ్చు.

**వంటికి యోగా మంచిదే..!**

అలుపేలేని జీవితాలు.. నిత్యం పని ఒత్తిడి మధ్య నగర బతుకులు, కాస్తంత వ్యాయామానికైనా టైమ్ దొరకుతుందా ..? అని ఎవ్వరైనా ప్రశ్నిస్తే లేదు అనే సమాధా నం వస్తోంది. కూర్చీల కు అతుక్కుపోయి విధి నిర్వహణ చేసే వారు కనీసం యోగా సాధన చేస్తే భవిష్యత్లో అనారోగ్య ఇబ్బందులు దరిచేరవు. యోగా ఎలా సాధన చేయాలనే విషయంపై నేడు చాలా మంది ఆయా రంగాల్లో నిపుణులు సలహాలు, సూచనలు అందిస్తున్నారు. పారిశ్రామికీ కరణ వేగవంతమైన ఈ తరుణంలో యోగా తప్పక సాధన చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

**వ్యాధినిరోధక శక్తి పెంపు**

యోగక్రియలు శరీరంలోపల, బయట ఉన్న పలు రకాల జబ్బులను మటుమాయం చేస్తుంది. యోగాసనాలు చేస్తుంటే మనసుకు ప్రశాంతత లభిస్తుంది. శారీరక ఒత్తిడి, మానసిక ఒత్తిడి కూడా తగ్గి జీవితం సాఫీపగా సాగిపోతుంది. దీంతో శరీరంలతోని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. బిపి ఉన్న వారు సాధారణమైన యోగా సానాలు చేయ్యొచ్చు. ఇవి చేసేటప్పుడు ఆయాసం రాకుండా చూసుకోవాలి. బిపి ఉన్న వారు పశ్చిమోత్తాసనం, పాదహస్తాసనం, శీర్షాసనం, సర్వాంగాసనాలు వేయకూడదు. ఈ ఆసనాలు వేస్తే రక్తం అధికం తలలోపలికి ప్రయాణం చేస్తుంది. దీని వల్ల తలలోని రక్తనాళాలు చిట్లే అవకావం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పలు పాఠశాలు, యోగా కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## టమోటా పంట ధ్వంసం



రెంటచింతల, మేజర్‌న్యూస్

మండల కేంద్రమైన రెంటాల గ్రామంలో గురువారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు టమోటా పంటను ధ్వంసం పోలీసులు వివరాలిలా ఉన్నాయి. పెద్దకోట్ల నరేంద్ర నెల క్రితం రెంటచింతల నర్సరీ నుండి టమోటా మొక్క రూపాయి చొప్పున కొనుగోలు చేశారు. 20 వేల మొక్కలు నాటారు పొలం సాగు చేయటం కూలీల ఖర్చు కలిపి సుమారు రూ 50వేల పెట్టుబడి పెట్టారు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు పోలీసుల కి ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## ఎన్. బి .టి మరియు ఎన్ .వి .సి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

నరసరావుపేట, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా నరసరావుపేట లోని నందమూరి బసవ తారక రామారావు మరియు నల్లపాటి వెంకటరామయ్య చౌదరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024- 2025 అకాడమిక్ సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల అయిందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కాకాని సుధాకర్ తెలియజేశారు. డిగ్రీలో చేరే విద్యార్థులకు కళాశాల, బిఏ - పొలిటికల్ సైన్స్, బీకాం - కంప్యూటర్ అప్లికేషన్, బిఎస్సి- జువాలజీ, బిఎస్సి- కంప్యూటర్ సైన్స్, బిఎస్సి- మ్యాథమెటిక్స్, కోర్సులను ఆఫర్ చేస్తుంది. ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరూ డిగ్రీలో చేరుటకు అర్హులు. డిగ్రీలో చేరుట కొరకు వచ్చే విద్యార్థులు ఇంటర్మీ డియట్ టిసి మరియు మార్క్స్ మెమో, స్టడీ సర్టిఫికెట్, టెన్త్ మార్క్స్ లిస్ట్, విద్యార్థి మరియు తల్లిదండ్రుల ఆధార్ కార్డ్, ఆధార్ కార్డుతో లింక్ అయినా మొబైల్ నెంబర్, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రు వీకరణ పత్రం, పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో రావలెను. విద్యార్థుల సౌక ర్యార్థం కళాశాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హెల్ప్ డెస్క్ ఉదయం పదిగంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కళాశాలలో అందుబాటులో ఉంటుంది. మిగతా వివరములకు ప్రిన్సిపల్ మొబైల్ నెంబర్ 9440184788 మరియు ఆఫీస్ నెంబర్ 81868648 47 నంబర్లలో సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ ప్రకటనలో తెలియజేశారు.

## రాష్ట్రంలో మెరుగైన విద్య ని అందిస్తాం: ఎమ్మెల్యే అరవింద్ బాబు






నరసరావుపేట, మేజర్‌న్యూస్

అత్యున్నతమైన విద్యా వ్యవస్థతోనే సమాజంలో మార్పులు సాకారమవుతాయని నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు అన్నారు. నియోజకవర్గంలోని హై స్కూళ్లలో విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణీ చేశారు.సమాజంలో మార్పులు కోరుకునే ప్రతి ఒక్కరూ విద్యా వ్యవస్థలో మార్పుల్ని స్వాగతించాలని అన్నారు.జగన్ రెడ్డి అధికారంలో ఉన్న కాలంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయకుండా విద్యా వ్యవస్థను మార్చానని చెప్పుకున్నాడు.కానీ,చంద్రబాబు అధికారంలోకి రాగానే 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీకి సంతకం చేశారు.అది మార్పు అంటే అని అన్నారు.అదే సమయంలో డిజిటల్ క్లాస్ రూమ్స్,వర్చువల్ క్లాస్ రూమ్స్,విదేశీ విద్య,బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లాంటి పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమైందని అరవింద బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వేల్పుల సింహాద్రి యాదవ్, అడ్వకేట్ చిన్నపరెడ్డి టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



పల్నాడు జిల్లా, క్రైమ్ మేజర్‌న్యూస్

నరసరావుపేట మండలం లోని అచ్చ మ్మపాలెం గ్రామంలో పొలంలో పని చేయడానికి వెళ్లి విద్యుత్ షాక్ తగలడంతో వ్యక్తి మృతి ఉన్నట్లుగా గ్రామస్తులు తెలిపారు. మృతుని పేరు కుంచాల పెద్ద బుజ్జి (50) గా గ్రామస్తులు. గుర్తించారు. పొలంలో కూలి పని చేయడానికి వచ్చిన నేపథ్యంలో కరెంట్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందిన పెద్ద బుజ్జి మృతిడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసుల చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

## ఘనంగా లక్ష్మీ నరసింహా స్వామి 13వ వార్షికోత్సవం





వినుకొండ, మేజర్‌న్యూస్

మండలంలోని నాగులవరం గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మీ చెన్నకేశవ స్వామి 13వ వార్షిక మహెూత్సవాన్ని గురువారం భక్తులు,గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో నియోజ కవర్గ జనసేన పార్టీ అధ్యక్షులు కొంజేటి నాగశ్రీను రాయల్ పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి పరేళ్ల అభిమన్యు,మండల అధ్యక్షుడు గండికోట మణికంఠ,శావల్యాపురం మండల అధ్యక్షుడు అడ పాల కుమార్,సీనియర్ నాయకుడు కామిశెట్టి కిషో ర్, నూజెండ్ల మండల ఉపాధ్యక్షుడు పసుపు లేటి రజబాబు,ప్రోగ్రాం కమిటీ మెంబర్ మంచాల వెంకీ, పోల రాజు,సోమిశెట్టి వెంకటేశ్వర్లు,కొంజేటి లక్ష్మణరావు,రాజావరపు అనిల్,తిరుమల శెట్టి అని ల్, మండల స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవస్థల్లో చొరబడ్డ వైకాపా వేర్లన్నింటినీ కత్తిరించాలి

## శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు

వినుకొండ, మేజర్‌న్యూస్

రాష్ట్ర సచివాలయ స్థాయి నుంచి గ్రామ,వార్డు సచివాలయాల వరకు ప్రభుత్వ వ్యవస్థల్లో తిష్ట వేసిన వైకాపా వేర్లన్నింటినీ కత్తిరించాల్సిన తరుణం ఆసన్నమైందని శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. సచివాలయంలో పలువురు మంత్రులు కొలువుదీరిన సందర్భంగా గురువారం వారికి శుభాకాంక్షలు తెలియజేయడానికి జీవి సచివాలయం కి వెళ్లారు. పలువురు మంత్రులకు శుభాకాంక్షలు తెలియ జేసిన అనంతరం జీవి మాట్లాడుతూ కన్సెల్టెంట్‌లు, సలహాదారులు,ప్రత్యేక ఉద్యోగుల పేరిట ఎక్కడబడితే అక్కడ చొరబడినవారంత ఇంతకాలం ప్రజా ధనాన్ని పప్పుబెల్లాల్లా పంచుకు తిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తన స్వార్థ రాజకీయం కోసం జనం సొమ్ముతో



మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేసిన ఈ జల్సాలన్నీ పూర్తి స్థాయిలో బయట పెడితే అతడిని ఆ జనమే చీకొట్టడం ఖాయమన్నారు.సొంత పార్టీ,సొంత ఛానెల్ కోసం పనిచేయించుకుంటూ ప్రభుత్వం నుంచి జీతం పొందేలా దొడ్డి దారిలో నియమించుకున్న ఒక్కొక్కరికీ నెలకు 2 లక్షలు,3 లక్షల వరకు కూడా జీత భత్యాలు చెల్లించారని అదంతా ఎవడబ్బ సొమ్మని ప్రశ్నించారు.తాడేపల్లి, రుషికొండ ప్యాలెస్ ల పేరిట సోకుల కోసం జగన్ చేసిన వందల కోట్ల రూపాయల ఖర్చుకు ఇవి అదనం అన్నారు.జగన్ తో పాటు చివరకు వైకాపా ముఖ్యనేతల ప్రైవేటు సిబ్బందికి కూడా ప్రభుత్వ ఖజనా నుంచే డబ్బు లు చెల్లించిన తీరు అత్యంత దుర్మార్గమన్నారు. తవ్వుతు న్నకొద్దీ వెలుగుచూ స్తున్న ఈ బాగోతాలపై అతిత్వరలోనే ప్రజల ముందు పూర్తి వివరాలు ఉంచుతామని,తర్వాత ఈ వైకాపా,దాని అధినేతను ఏం చేయాలో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు.

## ఘనంగా పోలేరమ్మ తల్లి తిరునాళ్ల

ఈపూరు, మేజర్‌న్యూస్



మండలంలోని కొచ్చర్ల గ్రామంలో వేంచేసి ఉన్న పోలే రమ్మ తల్లి తిరుణాలను భక్తులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఎక్కువగా లేసి గుడిని నీటితో శుభ్రం చేసి నారు. పసుపు కుంకుమతో అభిషేకాలు నిర్వహించారు.పొంగల్ పొంగించి కొబ్బరికాయలు కొట్టి నైవేద్యంగా పెట్టి తమ భక్తిని చాటుకున్నారు.సాయంత్రం వేళ గుడిని విద్యుత్ దీపాలతో అలంకరించారు.రాత్రి వేళలో భజనలు చేసి భక్తిని చాటుకున్నారు.

## కూటమి గెలుపు సందర్భంగా మొక్కులు తీర్చుకున్న టీడీపీ నాయకులు

ఈపూరు, మేజర్‌న్యూస్



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, నరసరావుపేట లోకసభసభ్యునిగా లావు శ్రీకృష్ణ దేవరాయలు, వినుకొండ శాసనసభ్యునిగా జీవి ఆంజనేయులు గెలిస్తే అరుణాచలం వచ్చి గిరిప్రదక్షిణ చేస్తానని గతంలో గుండేపల్లి సర్పంచ్,తెలుగుదేశం నాయకులు మొక్కుకున్నా రు. కోరిన కోరిక మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ సందర్భంగా కోరిక నెరవేరు నందుకుగాను గుండెపల్లి సర్పంచ్ కాసరగడ్డ మల్లికార్జునరావు తన మిత్ర బృందంతో కలిసి అరుణాచలం వెళ్లి గిరిప్రదక్షిణ చేసి మొక్కులు తీర్చుకున్నారు.మొక్కలు తీర్చుకున్న వారిలో వినుకొండ నియోజకవర్గం తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి అబ్బూరి సైదారావు,తెలుగు యువత నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు,చింతా రామ్,కోటేశ్వరరా వు,అబ్బూరి వెంకట్రావు వున్నారు.

## పాదయాత్ర కి సంఘీభావం తెలిపిన మండల నాయకులు

ఈపూరు, మేజర్‌న్యూస్

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,వినుకొండ శాసనసభ్యునిగా జీవి ఆంజనేయులు గెలిస్తే పాదయాత్రగా తిరుపతి వెంకటేశ్వర స్వామి గుడికి వస్తానని గతంలో కొచ్చెర్ల గ్రామానికి చెందిన పల్నాడు జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి అబ్బూరి శ్రీకాంత్,మిత్ర బృందం మొక్కుకొని ఉన్నారు.కోరిక నెరవేరినందున పాదయాత్ర యిటీవలే వారం క్రితం మొదలుపెట్టడం జరిగింది.పాదయాత్ర నెల్లూరు జిల్లా నార్త్ రాజుపాలెం వద్దకు చేరింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ మిత్ర బృందం చేస్తున్న పాదయాత్రకు మద్దతుగా రాష్ట్ర తెలుగు యువత నాయకులు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వెళ్లి సంఘీభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈపూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గోపు వీరాంజనేయులు,రుద్రానంద సెక్యూరిటీస్ అండ్ మ్యాన్ పవర్ సర్వీసెస్ ఎండీ గోనుగుంట్ల వీరాంజనేయులు,రాష్ట్ర తెలుగుయువత మీడియా కోఆర్డినేటర్ పులుకూరి వెంకట్రావు,తెలుగుయువత నాయకులు జెట్టి ఉమాశంకర్ ,రాష్ట్ర



తెలుగుయువత కార్యనిర్వహణ కార్యదర్శి పొనుగోటి శ్రీనివాసరావు లు కలిసి, సంఘీభావం తెలిపి యోగక్షేమాలు అడిగి తెలుసుకోవటం జరిగింది.

## 13వ రోజుకి చేరిన ఎస్వి చారిటీ అన్నదాన కార్యక్రమం





వినుకొండ, మేజర్‌న్యూస్

మండలంలోని ఎండిఓ కార్యాలయం వద్ద ఎస్వి చారిటీ ద్వారా మొబైల్ క్యాంటీన్ ఏర్పాటు చేసి ఎంతోమంది అభాగ్యులకు,పేద ప్రజలకు చేస్తున్న అన్నదాన కార్యక్రమం గురువారం కి 130 రోజుకి చేరుకున్నది.130 రోజులుగా నిర్విరామంగా పేద ప్రజల ఆకలి తీరుస్తున్న ఎస్వి చారిటీ వారిని ప్రజల ప్రశంసల వర్షం కురిపించారు.బొల్లాపల్లి మండలం మూగ చింతలపాలెం గ్రామానికి చెందిన పోక వెంకట్రావు ఎస్వి చారిటీ స్థాపించి ఛారిటీ ద్వారా తన సొంత మండలము అయిన బొల్లాపల్లి మండలంలో గత ఏడాది నుంచి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.బొల్లాపల్లి మండల కార్యలయం వద్ద ప్రారంభించినా నిత్య అన్నదాన కార్యక్రమంలో బాగంగా నేడు 130 వ రోజున ఎస్వి ఛారిటీ ఆధ్వర్యంలో నిత్యా అన్నదానం వేర్పాటు చేశారు.ఈ సందర్భంగా పోక వెంకట్రావు మాట్లాడుతూ కుల మత ప్రాంత పార్టీలకు అతీతంగా పేదవాడి ఆకలి తీర్చడం కోసం నేను చేస్తున్న ఈ ప్రయత్నానికి నా మిత్రులు శ్రేయోభిలాషులు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.ఇదేవిధంగా ఇకముందు కూడా ఈ అన్నదానం,విద్యాదానం,రక్తదానం కార్యక్రమాలు నిర్విఘ్నంగా నడుస్తాయని వెంకట్రావు తెలిపారు.

## మా సమస్యలు పరిష్కరించండి







సత్తెనపల్లి,మేజర్‌న్యూస్: గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాన్ని వినతి పత్ర రూపంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు అంగన్వాడి,ఆశా వర్కర్లు అందజేశారు.తమకు న్యాయం చేయాలని కోరారు. గురువారం సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలిచిన సం దర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజుపాలెం నకరికల్లు మండల డ్వాక్రా, అంగన్వాడి, ఆశ వర్కర్లు మరియు మహిళ నాయకురాలు శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలన్నీ పరిష్కరి స్తానని హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలోని రఘు రాం నగర్ ప్రజావేదిక నందు తెలుగుదేశం జనసేన బిజెపి అధికారంలోకి వచ్చిన సందర్భంగా శ్రీ కన్నా లక్ష్మీ నారా యణ ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల నాయకులను ఉద్దేశిం చి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి: ఎమ్మెల్యే



నరసరావుపేట మేజర్‌న్యూస్: నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో ప్రతి ఎకరాకు సాగునీరివ్వాలి,ప్రతి రైతుకు ప్రభుత్వ సాయం అందాలన్నదే తన లక్ష్యమని నరసరావుపేట ఎమ్మెల్యే డా??చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.నరసరావుపేట మున్సిపల్ గెస్ట్ హౌస్‌లో ఇరిగేషన్, అగ్రికల్చర్ అధికారులతో సమీక్షించారు. నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పై చర్చించారు. 2019లో జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక వ్యవసాయ రంగాన్ని నాశనం చేశాడు. చివరికి వందలాది ఎకరాల్లో పొలాలు,పంట కాలువలు, డొంక రోడ్లు, చెక్ డ్యాములు కబ్జా చేసి లే అవుట్లు వేసుకున్నారన్నారు.ప్రజల ఆస్తుల్ని, ప్రభుత్వ ఆస్తుల్ని కూడా ఎమ్మెల్యే కనుసన్నల్లో కొంత మంది వైసీపీ నేతలు ఆక్రమించుకున్నారన్నారు.ఆక్రమణకు గురైన ప్రతి గజం భూమినీ అర్హులకు అందించాలన్నారు. డాక్టర్ కొడుకు డాక్టర్, ఇంజనీర్ కొడుకు ఇంజనీర్ అయ్యేందుకు ఆసక్తి చూపుతున్న విధంగా..రైతుబిడ్డ రైతు అవుతానని కాలర్ ఎగరేసి చెప్పే పరిస్థితులు రావాలని ఆకాంక్షించారు.రైతుల పొలాలు ఆక్రమణకు గురవ్వడంతో ప్రభుత్వం నుండి అందాల్సిన సదుపాయాలు అందకుండా పోతున్నాయి అని పేర్కొన్నారు.వారందరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత నాపై ఉందని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగు ణంగా వ్యవసాయ రంగంలో అనుసరిస్తున్న విధానాలను కూడా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.రైతు ప్రభుత్వాల పై ఆధారపడే పరిస్థితి పోవాలని,ప్రభుత్వమే రైతులపై ఆధారపడే పరిస్థితి రావాలన్నారు. గత ఐదేళ్లుగా పంట నష్టపరిహారం కూడా సరిగా ఇవ్వలేక పోయారు. ప్రజలు రోడ్డెక్కి ధర్నాలు చేసినా విత్తనాలు, ఎరువులు ఇవ్వకుండా వేధింపులకు గురి చేశారన్నారు. మరోవైపు పూడుకు పోయిన కాల్వల్ని మరమ్మతు చేయకుండా అవస్థలకు గురి చేశారన్నారు.రైతులకు తెలుగుదేశంపార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, వారికి అవసరమైన ప్రతి వస్తువూ అందించి తోడుగా నిలుస్తుందన్నారు.వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు అర వింద బాబు సూచించారు. ఇరిగేషన్, అగ్రికల్చర్ అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాజధాని శంకుస్థాపన ప్రదేశంలో ప్రణమిల్లిన ఏపీ సీఎం చంద్రబాబు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్యబ్యూరో: రాజధాని ప్రాంతంలో ఏపీ సీఎం చంద్రబాబు పర్యటించారు. వైకాపా ప్రభుత్వ కక్ష సాధింపుతో నిర్లక్ష్యానికి గురైన పలు నిర్మాణాలు, రాజధాని ప్రాంత స్థితిగతుల్ని సీఎం తెలుసుకున్నారు. అమరావతి నిర్మాణాల పరిశీలనలో భాగంగా ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయల్దేరారు. తొలుత ప్రజావేదిక శిథిలాలను సీఎం పరిశీలించారు. అనంతరం ఉద్దండరాయునిపాలెం వెళ్లారు. రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని సందర్శించారు. ఆప్రదేశంలో ప్రణమిల్లారు. మోకాళ్ల పై కూర్చొని నమస్కరించారు. గతంలో సేకరించిన మట్టికి అక్కడ పూజలు చేశారు. రాజధాని ప్రాంతంలో సీఎం పర్యటన నేపథ్యంలో పెద్ద ఎత్తున అమరావతి ప్రాంత రైతులు, తెదేపా కార్యకర్తలు తరలివచ్చారు. జై చంద్రబాబు, జై అమరావతి నినాదాలతో ఆ ప్రాంతం మార్మోగింది. శంకుస్థాపన ప్రాంతం పరిశీలిన అనంతరం సీడ్ యాక్సెస్ రోడ్, అసంపూర్తిగా మిగిలిన అఖిల భారత సర్వీసు అధికారులు, మంత్రులు, న్యాయమూర్తుల గృహ సముదాయాలను చంద్రబాబు పరిశీలించారు. సీఎం వెంట మంత్రులు నారాయణ, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, కొలికపూడి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు. పర్యటన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడనున్నారు.

# ఏపీ ప్రొటెం స్పీకర్‌గా బుచ్చయ్యచౌదరి ప్రమాణస్వీకారం




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో

కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో ఏపీ ప్రొటెం స్పీకర్‌గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఆయనతో ప్రమాణం చేయించారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామ నారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, ఎస్.సవిత, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు, ఏలూరి సాంబశివరావు, ఎం.ఎస్ రాజు, సుంకర విజయ్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి బుచ్చయ్య చౌదరి ఎన్నికైన విషయం తెలిసిందే. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయన పలు మార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. సీనియర్ ఎమ్మెల్యే కావడంతో ఆయనే ప్రొటెం స్పీకర్‌గా ఎంపికయ్యారు.

# హిందూపూర్ ఎమ్మెల్యే బాలకృష్ణను కలిసిన బ్రహ్మారెడ్డి



మాచర్ల మేజర్‌న్యూస్ః సినీనటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి గురువారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు ఎన్నికల రోజున ఎన్నికల అనంతరం జరిగిన గొడవల గురించి బాలకృష్ణ ఆరా తీశారు. నియోజకవర్గ అభివృద్ధిపై తీసుకోవలసిన పలు అంశాలపై వారిద్దరూ చర్చించారు. మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి తెలిపారు.

# టిడిపితోనే బీసీల అభివృద్ధి సంక్షేమం



పెదకూరపాడు మేజర్‌న్యూస్: బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత ని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి తెలుగుదేశంపార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్. అనంతరం ఆమె గంగాధర్ తో మాట్లాడుతూ నీకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుంది అని అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడేటువంటి విషయంలో బాగా కృషిచేశావుఅని ఆమె అన్నారు. తెలుగు దేశ ప్రభుత్వం తోనే బీసీల యొక్క సంక్షేమ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు బిసి డెకరేషన్ లో ఇచ్చినటువంటి అన్ని సామాజికవర్గల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని ఆమె అన్నారు.

